## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 23 డిసెంబర్ 2024






### ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి..

# విద్యార్థినులకు విద్యనందించాలి

### కేజీబీవీ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన

**ఖమ్మం రూరల్,**

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోని బాలికలకు సత్వరమే విద్యాబోధన అందించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కేజీబీవీ ఉద్యోగులు గడిచిన పది రోజులుగా సమ్మె చేస్తుండడంతో ఈ విద్యాలయాల్లో విద్యార్థినులకు బోధన నిలిచిపోయిందని అన్నారు. దీంతో కీలకమైన టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మరో మూడు నెలల్లో ఉన్న సమయంలో విద్యార్థినులు బోధనను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ విద్యార్థినులకు సత్వరమే బోధనను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆయా విద్యార్థినులతో కలిసి ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల కేజీబీవీ, ఖమ్మం రూరల్ మండలం బైపాస్‌రోడ్డు కేజీబీవీల ఎదుట పీడీఎస్‌యూ నాయకులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు నామాల ఆజాద్, వెంకటేశ్ మాట్లాడుతూ.. కేజీబీవీల్లోని ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం, పైగా కేజీబీవీల్లో విద్యాబోధనకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు - మిగతా2లో



# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది

## ఫార్ములా కేసులో ఈడీ ఎంట్రీ

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ ముఖ్యమైన మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ ? కార్ రేసు కేసు ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది. విచారణకు గవర్నర్ అనుమతి ఇచ్చిన వారం వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేసు నమోదుకు ఆదేశించారు. ఈమేరకు రంగంలోకి దిగిన ఏసీబీ కేటీఆర్‌తోపాటు, అరవింద్‌కుమార్, నర్సింహారెడ్డిని వరుసగా ఏ1, ఏ2, ఏ3గా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎఫ్ఐఆర్ నమోదైన కొన్ని గంటలకే కేటీఆర్ న్యాయస్థానం తలుపు తట్టారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారని, తనపై పెట్టిన సెక్షన్లు వర్తించవని, ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని కోరారు. అయితే పటిషన్ ఇంకా విచారణకు రాలేదు. ఏసీబీ మాత్రం అక్రమంగా నగదు బదిలీ చేశారని, ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని, ఈ నిధులు ఎక్కడికి వెళ్లాయో తేల్చాల్సిందని నమోదు చేసింది.రాష్ట్రంలో ఫార్ములా ఈ రేసు కేసుపై ఏసీబీ విచారణ మొదలు కూడా కాకముందే.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈడీ ఎంటర్ కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మరోవైపు కేటీఆర్ పిటిషన్ శుక్రవారం(డిసెంబర్ 20న) విచారణకు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. లంచ్‌మోషన్ పటిషనే అయినా.. విచారణ జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈడీ కూడా ఎంటర్ కావడం, ఎఫ్ఐఆర్‌తోపాటు, డాక్యుమెంట్లు ఇవ్వాలని ఏఈసీబీకి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కే టీఆర్‌పై రెండు సంస్థలు దర్యాప్తు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.కేసీఆర్ కుటుంబానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు అంటే వణుకే. ఎందుకంటే.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన సీబీఐ, ఈడీ రాష్ట్రంలోకి రాకుండా జీవో జారీ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవిత పేరు రావడంతో తన కూతురును

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి.. విద్యార్థినులకు విద్యనందించాలి

-మొదటిపేజీ తరువాయి

చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అవి నామమాత్రంగానే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కేజీబీవీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు యశ్వంత్, స్టాలిన్, కార్తీక, దీపిక, నవీన, సంధ్య, స్వరూప, అనూష, దీప్తి, అనిత, శ్రీను, వెంకటేశ్, అశోక్, అఖిల, స్పందన, సింధు, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# మూడు పార్టీలు... తగ్గేదెలే...

# 2024 రౌండప్

**హైదరాబాద్ :** మరికొన్ని రోజుల్లో 2024 కాలగర్భంలో కలవబోతోంది. రాజకీయ సంచలనాలతోనే 2024లో అడుగు పెట్టాం. అప్పుడే 12 నెలలు గడిచాయి. ఎన్నికలు ముగిసినా.. ఏడాదంతా తెలంగాణ రాజకీయాలు మంచి కాకమీద కొనసాగాయి. కాంగ్రెస్‌లో జోష్ కనిపించగా, బీఆర్ఎస్‌కు కష్టాలు తప్పలేదు. ఇక బీజేపీ స్లో అండ్ స్టడీ అన్నట్లుగా రాజకీయాలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఏ పార్టీ సంతృప్తిగా, సంతోషంగా లేదు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నెల రోజులకు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. ఏడాదంతా సాఫీగా సాగిపోతుందని అంతా అనుకన్నారు. రాజకీయాలు కొన్నాళ్లు సైలెంట్ అవుతాయని భావించాం. కానీ, తెలంగాణలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ఎక్కడా తగ్గడం లేదు. అలసట లేకుండా ఎన్నికల తర్వాత కూడా అగ్రసివ్ రాజకీయాలు నడుపుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఉండడంతో మూడు పార్టీలు దూకుడు కొనసాగించాయి. అలుపెరగని రాజకీయాలు చేశాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, బీజేపీకి అనుకూలంగా రాగా, బీఆర్ఎస్‌ను తీవ్రంగా నిరాశపర్చాయి. కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా పార్టీలు హైస్పీడ్ పాలిటిక్స్ కొనసాగిస్తున్నాయి. లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ డక్ ఔట్ అయింది. 17 లోక్‌సభ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేకపోయింది. కాలి తుంటి ఎముక విరిగినా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలని గులాబీ బాస్ కేసీఆర్ అనుకున్నారు. ఈమేరకు బస్సుయాత్ర చేశారు. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కానీ పసలేని విమర్శలతో బీఆర్ఎస్‌కు ఎలాంటి లాభం జరుగలేదు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది, చక్రం తిప్పుతామని ఇలా ఎన్నెన్నో చెప్పారు. కానీ, ఎన్నికల ఫలితాలు గులాబీ పార్టీకి షాక్ ఇచ్చాయి. ఒక్క సీటుకూడా గెలుచుకోలేదు. మరీ దారుణం ఏమిటంటే? సంగానికిపైగా సీట్లులో డిపాజిట్ కోల్పోయింది. ఈ పరిణామాన్ని బీఆర్ఎస్ అస్సలు ఊహించలేదు. ఇక




ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయి. హైదరాబాద్‌లో పాగా వేయాలనుకున్న బీజేపీ ఆశలు నెరవేరలేదు. ఎంఐఎం తన ఒక్క స్థానం నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ ఓటుబ్యాంకు దారుణంగా పడిపోయింది. ఆ ఓట్లుపూర్తిగా బీజేపీకి బదిలీ అయ్యాయి. అప్పటి నుంచి కేసీఈఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఒక్క రోజు అసెంబ్లీకి వచ్చారు. కేటీఆర్, హరీశ్ పార్టీని జోడెద్దుల్లా నడిపిస్తున్నారు. ఇటీవలే కవిత యాక్టివ్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికలు ముందు కవితను ఈడీ అరెస్టు చేసింది. దాదాపు 5 నెలలు ఆమె తిహార్ జైల్లో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె జైల్లోనే ఉన్నారు.తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు 2023 చివరి నుంచి గడ్డు పరిస్థితులు మొదలయ్యాయి. 2024లో అది కంటిన్యూ అయింది. ఒక్క లోక్‌సభ సీటు గెలవలేదు. కవిత లిక్కర్ కేసులో అరెస్ట్ అయింది. కవిత అరెస్టు తమకు కలిసి వస్తుందని గులాబీ నేతలు భావించారు. కానీ, కవితను అరెస్టు చేయడం మంచిదే అన్నట్లుగా తెలంగాణ ఓటర్లు బీఆర్ఎస్‌కు తీర్పునిచ్చారు. ఇక లోక్‌సభ ఎన్నికల సయంలో మొదలైన వలసలు లోక్‌సభ ఎన్నికల తర్వాత వరకు కొనసాగాయి. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు కోసం బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు కూడా బెడిసి కొట్టాయి. పార్టీకి రిలీఫ్ ఏమిటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు యాక్టివ్‌గా పోరాడడమే.2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లోసంచలన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు 2024 పెద్దగా నష్టం చేకపోయినా.. చెప్పుకోదగిన లాభం కూడా చేయలేదు. పైగా అసంతృప్తి కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో 13 గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ, కేవలం సింగిల్ డిజిట్ 8కే పరిమితమైంది. బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన బలమైన నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. కానీ 8 స్థానాలకే పరిమితమైంది. ఇక మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. 12 మందితో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఇప్పటికీ అదే కొనసాగుతోంది. మంత్రి పదవుల కోసం వేచి చూస్తున్న వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇక బీఆర్ఎస్ అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అన్నిరకాలుగా దాడిచేస్తోంది. ఇక ఇటీవలే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించారు. దీంతో ఎవరికి లబ్ధికలుగుతుందో చూడాలి.తెలంగాణలో బీజేపీ స్లో అండ్ స్టడీ ఫార్ములాను అనుసరిస్తోంది. బండిసంజయ్ అధ్యక్షుడిగా పార్టీని పరుగులు పెట్టించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిష్టానం సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. కిషన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీకి పెద్దగా ప్రయోజనాలు చేకూరలేదు. అయినా లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి భారీగా ఓట్లు వేశారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి కలిసి వచ్చాయి. కేంద్ర మంత్రిగా, తెలంగాణ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు నిర్వహించడం లేదు. సీనియర్లు, పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాలుగ ఎలిచింది. బీజేఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విఫలమయ్యాడు. అదికూడా బీజేపీకి మైనస్‌గా మారింది. 2025లో అయినా బీజేపీ జాతకం మారుతుందో లేదో చూడాలి.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయునికి సంఘం ఘన నివాళి



**సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గాదె ఉమామహేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నివాళి అర్పించింది. ఆదివారం సత్తుపల్లి లోని ఆయన స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద సంఘ నాయకులు పుష్పాంజలి,సమర్పించి సంతాపం తెలియ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉద్యోగ జీవితాన్ని అంకిత భావంతో,విశ్రాంత జీవితాన్ని సేవా భావంతో గడిపిన నిస్వార్థ వ్యక్తిగా ఉమామహేశ్వరరావు పలువురికి ఆదర్శంగా నిలిచారని, సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ పేర్కొన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సాంబశివరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బొడెపుడి బాబు, వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, జివి.రమణ, దొడ్డా కృష్ణయ్య, నారాయణ రెడ్డి, మధుసూదన రాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ మృతికి చైర్మన్ సంతాపం




**సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.**

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న,జూనియర్ అసిస్టెంట్ తోట గణేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందినారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో చక్కగా నిర్వహించేవాడని,అలాంటి వ్యక్తి మృతి చెందటం బాధాకరం అని సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు,కౌన్సిలర్లు నరకళ్ళ శ్రీనివాసరావు, చాంద్ పాషా,పర్వతనేని వేణు,మున్సిపల్ కార్యాలయం ఉద్యోగులు ఉన్నారు.

# వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు

**సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.**



మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో, ప్రముఖ ప్రవచనకర్త, ఉపన్యాసరత్న, శ్రీమాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా సాగినాయి. 7వ రోజు కార్యక్రమంలో దదిమదన మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు క్షీరసాగర మధనం ఎంత కష్టమో,గోపికలు శ్రీకృష్ణుడి కోసం పెరుగుని చిలకడం, అలాగే ఉండేదని, ఎందుకంటే కృష్ణ అనుగ్రహంతో పాడి అంత సమృద్ధిగా ఉండి,కల్తీ లేనటువంటి పాలు పెరుగు విరివిగా కృష్ణ అనుగ్రహంతో లభించినదని, అందుకని వారు పెరుగు తినటం కూడా కష్టంగా ఉండేదని, ఈ ఝునురుమాస వ్రతం ఎక్కడ జరుగుతుందో,అక్కడ పాడిపంటలకు గాని, ఆయురారోగ్యాలతో లోటు ఉండదని, ధనుర్మాస వ్రతం మహత్యం ఎలా ఉంటుందంటే వివాహం కాన టువంటి వాళ్లకి వివాహం అయ్యేటట్లు,అతివృష్టి లేకుండా అనావృష్టి లేకుండా, ప్రజల సుఖసంతోషాలతో ఉండేటట్లు, ధనుర్మాస వ్రతం జరిగే చోట,ఇలాంటి చక్కని ఫలితాలు కలుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మంజు భాషని, ఒగ్గు పుష్పావతి, నాగేంద్రమ్మ, లక్ష్మి, సావిత్రి, ప్రేమలత, మాధవి, కాసర్ల సావిత్రి, ఉమామహేశ్వరి, శ్రీను, స్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

**-ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు**

**- ముఖ్య అతిథిగా హాజరైన జావేద్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**





జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి




**-అఖిలపక్షం డిమాండ్**

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

మధిర స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ భారత ప్రజలకు దళిత గిరిజన బహుజన పేద మహిళ నా హక్కుల కోసం నిరంతరం పోరాడి వారికి అండగా నిలిచిన మహనీయుని అవమానపరచడం అంటే భారత ప్రజలను అవమానపరిచినట్టేనని అన్నారు. మనువాద భావజాలంతో కళ్ళు మూసుకుపోయిన అమిత్ షాకు భారత రాజ్యాంగం అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చెప్పిన ఇష్టం ఉండదని అందుకే అంబేద్కర్ను అవమాన పరుస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని దీని ప్రజలంతా గమనించి తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ నుండి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీల నరసింహారావు మందా సైదులు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ మాజీ పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా వేణు రంగా హనుమంతరావు అద్దంకి రవి కర్నాటి రామారావు అద్దంకి రవి ధారా బాలరాజు చిట్టిబాబు నిడమనూరు వంశీ సిపిఐ నాయకులు ఓట్ల కొండలరావు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ చావా వెంకటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆ ఇంటికి వెళ్లితే “అన్నం పెట్టి - బట్టలు ఇస్తారు

**-చేసిన పుణ్యం, వూరికే పోదు మిత్రమా**

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**










అలనాడు గాంధీ మహాత్మాడు హరిజనద్దోరణ కార్యక్రమంలో భాగంగా మానవ సేవ నిమిత్తం సర్వోదయం పేరుతో ఆశ్రమాలు నిత్యఅన్నదాన గృహాలు ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి బియ్యం ధాన్యం సేకరించి పేద పిల్లల కు చేయూత నిచ్చారు. అదే విధంగా పూట కూళ్లు (ఒక పూట భోజనం పెట్టటం )సత్రా లు ఏర్పాటు చేసి ధనవంతుల చేత భోజనం తయారు చేయించి పెట్టించి పుణ్యం కట్టుకున్నారు. అని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాటయోధుడు సిరిపురం స్వర్గీయ వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి (పాపిరెడ్డి ) స్ఫూర్తి తో గాందే యా మార్గం లో నడవాలి అని.... ఆ రోజుల్లో మాకు ముక్తా పదంగా చెపుతూ. మమ్మల్ని సంఘాసేవలో బాగ స్వాములు చేసినారు. అదే స్ఫూర్తితో ప్రముఖ సంఘ సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఇలాంటి ధర్మకార్యక్రమం ప్రతి ఒక్కరు చేయాలి అని సమాజహితం కోసం పునాధులు వేస్తున్నారు. అందుకే మధిర ప్రభుత్వ హాస్పిటల్ వెనుక వున్న తన గృహము వద్ద హాస్పిటల్ కు వచ్చి తన జబ్బుకు తగ్గ మందులు తీసుకోని , మధ్యాహ్నం, సాయంత్రం కొండ య్య గృహానికి వచ్చి భోజనం గాని బట్టలు గాని ఇవ్వండి అని అడుగుతారు కొందరు పేషెంట్ లు. అదే విధంగా బహు దూరపు బాట సారులు గా యాచక వృత్తి చేపడుతూ కొండయ్య గృహ ప్రాంగణం వద్ద కు రాగానే వారిని మర్యాదగా చెరదీసి తను వండుకున్న అన్నముతో వారికి కడుపు నింపి వారికీ సరిపడా దుస్తులు ఇవ్వటం మానవ ధర్మం గా పెట్టుకున్నారు కొండయ్య. ఇలాంటి సేవా చేయటానికి పెద్దలు మధిర ప్రాంత దయార్ధ హృదయులు దాన కర్ణులు మానవ సేవే మాధవ సేవగా భావించే ఉదార స్వభావం గల వారు అందించే సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కొండ య్య వివరించారు. పైన ఉన్న వ్యక్తులు ఒకరు మహబూబ్ నాగర్ నుండి వలస వచ్చిన వ్యక్తి పక్ష వాతం తో బాధ పడుతూ యాచన చేస్తూ మా ఇంటికి రాగ అతనికి , ఎన్టీఆర్ జిల్లా నుండి హాస్పిటల్ కూ వచ్చిన దీర్ఘ కాలి క అనారోగ్య బాధితురాలికి భోజనం బట్టలు సమృద్ధి గా ఇచ్చి పంపినారు. ఇలాంటి వారు ఎందరో వచ్చి వెళుతుంటారు కనుక ఎవరైనా ఇలాంటి వారికి సహాయం చేయాలి అనిపిస్తే నాకు కాల్ చేయవలిసినదిగా కొండయ్య వివరించినారు. నా సేవా సహాయం కార్యక్రమంనకు సహకరిస్తున్న ప్రతిఒక దయార్ద హృదయ లుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు కొండ య్య వివరించినారు.

# కలెక్టరేట్ లో అధికారికంగా

## జి. వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలు అందించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణలో

## చిన్నారులను ఆశీర్వదించిన మట్టా



**కల్లూరు డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ముచ్చారాం గ్రామంలో సాధం నరసింహ రావు,దుర్గా రాణి దంపతుల కుమార్తె జ్యోతి, కుమారుడు అభినయ్ గౌతమ్ నూతన వస్త్ర అలంకరణ వేడుక లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్ చౌదరి,పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
- గంగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు.




సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.

పార్లమెంట్ స్పీకర్ సాక్షిగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా భారత దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పేంతవరకు పోరాటం చేస్తామని, గంగారం గ్రామ ప్రజలు,రామ గోవిందపురం గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుడిని పార్టీ అధ్యక్షుడిగా నియమించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సోనియా, రాహుల్ గాంధీకి దక్కిందని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిస్తే,నరేంద్ర మోడీ సమర్థించారని, ఒక రాజ్యాంగ నిర్మాతను అవమానపరచడం దానికి సపోర్ట్ చేయటం, హేయకరమని బహిరంగంగా శతమాపణ చెప్పాలని, చెప్పేంతవరకు కాంగ్రెస్ పార్టీ తరపున నిరసనలు తెలుపుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు , కావేటి అప్పారావు, బండారి మారేష్,కర్నాటి వెంకట్రావు, బండారి జగదీష్ కోటమర్తి జవహర్లాల్, నడ్డి రాంబాబు , వల పర్తి మోహన్రావు , కొండపల్లి పల్లుబుడు జల్లిపల్లి వాసు , కోటమర్తి ఓంకారం , శివ, నాగరాజు , కోటమర్తి ముత్యాలరావు కోటమర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్య హరిచంద్ర పద్య పోటీలలో ప్రతిభ చాటిన భరత్ విద్యార్థులు

-ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన భరత్ స్కూల్



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం సుమిత్ర యూత్ ఆధ్వర్యంలో 2 మండలాల స్థాయిలో నిర్వహించిన సత్య హరిచంద్ర పద్య పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్స్ విభాగంలో తపస్వి (ప్రథమ),జాహ్నవి (ద్వితీయ),సబ్ జూనియర్స్ విభాగంలో అన్విత (తృతీయ) బహుమతులు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులు,భరత్ విద్యా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకట్ రెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు,పద్మావతి లను ప్రత్యేకంగా అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ లో సెమీ క్రిస్మస్ వేడుకలు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం విద్యుత్ విశ్రాంత భవనము నందు ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సి.హెచ్.నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరు అయి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి , అందరూ శాంతి సమాధానాలతో కలిసి జీవనం సాగించాలని తెలియపరిచినారు . అనంతరము కేకు కట్ చేసి వచ్చిన వారందరికీ పంచడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఖమ్మం , డి.ఈ. టెక్నికల్ వి సిహెచ్ బాబు రావు , డివిజనల్ ఇంజనీర్ రామారావు , విజిలెన్స్ డి ఇ వెంకటేశ్వర్లు , కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్ , రాములు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఏడి రామకృష్ణ , కోక్య నాయక్ , పురుషోత్తం లు , అకౌంట్స్ స్టాఫ్ , కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలను ఆలపించారు . ఈ కార్యక్రమాన్ని కే. రామారావు , ఎస్ .రామ రావు , తవుర్య , ఎంప్రసాద్ లు సమన్వయ పరిచారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో ఖమ్మం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దీన్లో భాగంగా చారిత్రక ఖిల్లా అభివృద్ధికి రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం చేపడతామన్నారు. వీటికి అదనంగా మరో 15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి అడిగామన్నారు. తద్వారా నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి పర్యాటకంగానూ అనువుగా ఉంటుందన్నారు. దీనికి తోడు వెలుగుమట్ల అర్బన్ పార్కు 550 ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి భవిష్యత్తులో దానిని జంతుప్రదర్శనశాలకు అనువుగా మార్చనున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నగరంలో క్రీడల అభివృద్ధి కోసం ఆధునిక సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కు 8.5 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతోపాటు నగరంలో మోడరన్ ఫ్లాటర్ హౌస్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాపర్తి నగర్ నుంచి డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్డు కోసం రూ.1.15 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించి, పనులు కూడా మొదలుపెట్టినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.రూ.220 కోట్లతో తాగునీటి సరఫరా పథకం మంజూరు ఖమ్మం నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తిని తీర్చడం కోసం రూ .220 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పథకం మంజూరు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిలో భాగంగా రెండు కోట్ల 60 లక్షల లీటర్ల సామర్థ్యం గల 18 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతామన్నారు. దీంతోపాటు నగరంలో అంతర్గతంగా 200 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫలితంగా 23,200 కొత్త నీటి కుళాయిల మంజూరుకు అవకాశం లభిస్తుందన్నారు.

## రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు శ్రీకారం

ఖమ్మం నగరంలో అమృత్ పథకం కింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ పథకం ఇప్పటికే మంజూరు అయిందని పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రానున్న రోజుల్లో సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం, వరద నివారణ చర్యల డిపిఆర్లు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు మున్నేరు వరద బారిన పడకుండా అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంప్రదించి నిపుణుల కమిటీకి పంపినట్లు వెల్లడించారు.

# అరుణోదయ మెరిట్ స్కూల్లో అంబరాన్ని అంటిన గణితదినోత్సవ సంబరాలు







**పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి :**

పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ నందు శనివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా మ్యాథమెటిక్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు ఎన్నడూ జరగని విధంగా అందరినీ అబ్బురపరిచే రీతిలో పాఠశాలలో కనువిందు గాంచాయి. విద్యార్థులు గణితానికి సంబందించి చేసిన చాట్స్, ప్రాజెక్ట్ వర్క్స్, డ్రాయింగ్స్ చూపరులకు అబ్బురపరిచాయి. శ్రీనివాస రామానుజన్ ను ఉద్దేశించి ఎస్సై రైటింగ్ నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. ఏ.డి.ఎం.యస్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించగా విద్యార్థులందరూ గెలుపే ధ్యేయంగా ఒకరిని మించి ఒకరు సమాధానాలు చెబుతూ తమ ప్రతిభను చాటుకున్నారు. శ్రీనివాస రామానుజన్ పై 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా వై. శ్వేతచంద్ర ప్రథమ స్థానం దక్కించుకుంది. ప్రథమ స్థానంలో నిలిచిన శ్వేతచంద్ర కు వారి క్లాస్ టీచర్ అయిన రంజిత్ రూ.500 లను ప్రైజ్ మనీగా అందించారు. ప్రాజెక్ట్ వర్క్స్, డ్రాయింగ్స్, ఎస్సై రైటింగ్, స్పీచ్ మొదలగు కాంపిటీషన్స్ లలో గెలుపొందిన విద్యార్థులకు గణిత శాస్త్ర ఉపాధ్యాయ బృందం మరియు మెనేజ్ మెంట్ బహుమతులు అందించడం జరిగింది. గణిత శాస్త్ర ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వారి అనుభవాలను, మ్యాథ్స్ డే ప్రత్యేకతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ శంకర్, శ్రీను లు మాట్లాడుతూ గణిత శాస్త్రము సర్వశాస్త్రములకు తల్లి వంటిదనీ, గణితంలో ఎవరైతే చక్కని ప్రతిభ కనబరుస్తారో వారు జీవితంలో అత్యంత ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతారని, సర్వశాస్త్రాలను సులభంగా నేర్చుకోగలుగుతారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ గణితశాస్త్రం పైన అరుణోదయ మెరిట్ స్కూల్ ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ మెరిట్ స్కూల్ డైరెక్టర్ బి శంకర్, వి శ్రీను, ప్రిన్సిపాల్ వి.వి.వి ప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం





**పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నందు ఆదివారం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ ను సిపిఎం కాంగ్రెస్ పార్టీ నేతలు దగ్ధం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యాంగంపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రస్తావించడం పట్ల పెనుబల్లి మండల సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వేరువేరుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలుపగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలని. హెూం మంత్రిగా అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చిమట విశ్వనాథం, ఎస్ఎఫ్ఐజిల్లా నాయకులు బెజవాడ సాయిశేషు, కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కేసర శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కిరణ్, గోదాచెన్నారావు, మాల్లోతురాధాకృష్ణ, మేక తొట్టి కాంతయ్య, కాకావెంకటేశ్వరరావు, ఈడా కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టులను ఆవిష్కరించిన

**- యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఈనెల 31వ తారీఖు టీఎస్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్ , ఫుడ్ స్టాల్స్ , ఫన్ %ఁ% ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మన్సెస్ , లైవ్ దాండియా పెర్ఫార్మన్సెస్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ఫ్రాంక్స్ ఉపేందర్ , సాయి కళ్యాణ్ , నజీర్ , ఖమ్మం అప్డేట్స్ పవన్ , బలరాం , దీపక్ , ప్రవీణ్ , గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయకులు సాధు రమేష్ రెడ్డి , పాలెపు వెంకటరమణ , డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు మట్టా



**సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన పాల్ జోషి,లలిత గార్ల మనవడు అయాన్ మొదటి పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి,అభినందనలు తెలిపారు. ఆయన వెంట దొడ్డ శ్రీనివాసరావు,ఖలీల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

**-ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి: మిట్టపల్లి నాగమణి.**



**పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండలం వియం బంజర స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం మాదాసు నాగేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ, మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని, హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నామని, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, వాటి అమల్లో పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని, మహిళలపై జరుగుతున్న కృత్యాలను ఎండగట్టాలని, పెనుబల్లి మండలంలో విస్తారంగా గ్రామ కమిటీలు వేస్తామని, జనవరి సంక్రాంతికి మహిళల్లో పోటీ తత్వాన్ని లేపడం కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామని, మండల కమిటీలో వేద సమస్యల పైన చర్చించామని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు ఎం లక్ష్మి, విజయ కుమారి, వసుంధర, జి లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం



**పరకాల, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి.**

పరకాల ఎక్సైజ్ స్టేషన్ వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో.&ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశను ప్రకారం తేదీ.24.12.2024 ( మంగళవారం) రోజున ఉదయం 11:00 గంటలకు ప్రో.& ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడునని పరకాల ఎక్సైజ్ సీఐ పీ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగినవారు ప్రో.& ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని తెలిపారు.

# రేపు టిటిడి మార్చి నెల (2025) అంగప్రదక్షిణం టికెట్లు విడుదల

**డిసెంబర్ 22, ప్రజా జ్యోతి.**

-టిక్కెట్‌లు రేపు ఉదయం 10:00 గంటలకు ఆన్లైన్ లో విడుదల అవుతాయి.

- టిక్కెట్లు ఉచితంగా జారీ చేయబడతాయి..
- రోజువారీ కోటా 750 టిక్కెట్లు..
- శుక్రవారం అందుబాటులో లేదు..
- అంగప్రదక్షిణం తర్వాత దర్శనం..

# కేంద్ర హోం మంత్రిని బర్తరఫ్ చేయాలి

**-అఖిలపక్షాలు,కాంగ్రెస్ పార్టీ డిమాండ్.**
**-అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అఖిలపక్ష నాయకులు.**
**-రానున్న ఎన్నికల్లో బిజెపి ని ఓడించాలని నినాదాలతో ర్యాలీ.**





**సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ,అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా రింగ్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసినారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మని దహనం చేసి, అమిత్ షా డౌన్,డౌన్ అనుకుంటూ, రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని భారీ ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ దేశాలలో పేరు ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కించపరిచి మాట్లాడటం తప్పు అని, భారత దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. ఒక రాజ్యాంగ నిర్మాతలు హేళన చేస్తూ మాట్లాడితే దానికి సపోర్ట్ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, అఖిలపక్ష నాయకులు దండు ఆదినారాయణ,అమర్లపూడి శరత్, పాండు, యోబు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్ట చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ,వంగరి రాకేష్, గంగ్ర విజయసారధి రెడ్డి, గ్రాండ్ మౌలాలి,కొప్పుల నరేందర్ రెడ్డి,పానెం ఈశ్వర్, గుంట్రు సూర్య, పింగళి సామేలు,కాంగ్రెస్ నాయకులు,అఖిలపక్ష నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాల ఎమ్మెల్యే నివాసంలో మహాపడి పూజ







**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 22, ప్రజా జ్యోతి.**

హనుమకొండ, భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిచే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారుమోగింది ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం మరియు అయ్యప్పమాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అయ్యప్ప పడిపూజ అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభివందనాలు చేసారు.